

మరోఐదు రోజులు వానలు 6లో

అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
JV NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 2 సంచిక -69 గురువారం 15 మే 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -8 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## ప్రాజెక్టుల నాణ్యత విషయంలో

# రాజీ పడొద్దు..!

### ఇంజనీర్లు ఎవరి ఒత్తిళ్లకు తలొగ్గవద్దు: సీఎం రేవంత్ రెడ్డి

**జలసౌధలో నీటిపారుదల శాఖ ఏఈ, జేటీవోలకు నియామక పత్రాలు**

**కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం, వైఫల్యాలపై కేసీఆర్‌పై సీఎం విమర్శలు**

**ఎస్ఎల్‌బీసీ సహా పలు పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తామని హామీ**

**త్వరలో గ్రూప్స్ నియామకాలు పూర్తి చేస్తామన్న ముఖ్యమంత్రి**



(హైదరాబాద్)**మే 14(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణంలో నాణ్యత విషయంలో ఇంజనీర్లు ఎటువంటి ఒత్తిళ్లకు తలొగ్గవద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని జలసౌధ ప్రాంగణంలో నిర్వహించిన 'కొలువుల పండుగ' కార్యక్రమంలో భాగంగా, నీటిపారుదల శాఖలో కొత్తగా ఎంపికైన అసిస్టెంట్ ఇంజనీర్లు (ఏఈ), జూనియర్ టెక్నికల్ ఆఫీసర్లకు (జేటీవో) ఆయన నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ప్రసంగిస్తూ, ప్రాజెక్టుల విషయంలో పటిష్టతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. తమ ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని ముఖ్యమంత్రి తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలోనే నెహ్రూ ఆంధ్రప్రదేశ్‌లో భారీ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారని గుర్తుచేశారు. మిగతా 2లో.



# నూతన సీజేఐగా జస్టిస్ గవాయ్ ప్రమాణం

### శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోదీ

**రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణ స్వీకారోత్సవం హాజరైన ప్రధాని నరేంద్ర మోదీ**

భారతదేశ నూతన ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ)గా జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ (బీఆర్ గవాయ్) ప్రమాణ స్వీకారం చేశారు. ఈ నియామకంతో దేశ సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు 52వ చీఫ్ జస్టిస్ గా బాధ్యతలు చేపట్టారు. జస్టిస్ గవాయ్ ఈ పదవిని అలంకరించిన తొలి బౌద్ధ మతస్థుడు కావడం, అలాగే షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) నుంచి ఈ స్థాయికి చేరిన రెండో వ్యక్తి కావడం విశేషం.నిబంధనల ప్రకారం, రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఒక అధికారిక కార్యక్రమంలో రాష్ట్రపతి, జస్టిస్ గవాయ్‌తో భారత ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణం చేయించారు మిగతా 2లో.

## సింధూ జలాలపై

# కాళ్ల బేరానికి పాకిస్థాన్!

**భారత్‌కు విజ్ఞప్తి చేస్తూ లేఖ**

**సింధూ జలాల ఒప్పందంపై భారత్‌ను పునఃపరిశీలించమని కోరిన పాకిస్థాన్**

**జలాల నిలిపివేతతో తీవ్ర కరవు తప్పదని పాక్ జలవనరుల శాఖ ఆందోళన**



**మే 14(జర్నలిస్ట్ వార్త):** సింధూ నదీ జలాల ఒప్పందం విషయంలో ఇదివరకు దూకుడుగా వ్యవహరించిన పాకిస్థాన్ వైఖరిలో మార్పు వచ్చినట్లు కనిపిస్తోంది. ఒప్పందాన్ని నిలిపివేస్తే ఎదురయ్యే తీవ్ర పరిణామాలను గ్రహించిన ఆ దేశం, ఈ అంశంపై తన నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని భారత్‌ను అభ్యర్థించింది. సింధూ జలాల విషయంలో తగ్గేది లేదని భారత్ పదేపదే తేల్చి చెప్పడంతో పాకిస్థాన్ తానే వెనక్కి తగ్గింది. ఈ మేరకు భారత ప్రభుత్వానికి లేఖ రాసింది.సింధూ నదీ జలాలను భారత్ నిలిపివేస్తే తమ దేశంలో తీవ్రమైన దుర్భిక్ష పరిస్థితులు తలెత్తుతాయని ఆందోళన వ్యక్తం చేస్తూ పాకిస్థాన్ జలవనరుల మంత్రిత్వ శాఖ, మిగతా 2లో.

# వరంగల్‌లో అందాల అతివల సందడి

**సంప్రదాయ చీరకట్టులో బతుకమ్మ ఆడిన మగువలు**

**వరంగల్‌లో చారిత్రక కట్టడాల సందర్శన**



వరంగల్,**మే 14(జర్నలిస్ట్ వార్త):** మిస్ వరల్డ్ కంటెస్టంట్లు- వరంగల్‌లో సందడి చేశారు. వివిధ దేశాలకు చెందిన సుందరాంగులు బుధవారం వరంగల్ చేరుకున్నారు. బుధవారం సాయంత్రం వరంగల్ చేరుకున్న వీరికి అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. వరంగల్ హరిత హోటల్‌లో బస చేసిన వీరు, సంప్రదాయ చీరకట్టులో హోటల్ ముందు బతుకమ్మ.. బతుకమ్మ ఉయ్యాలో..బంగారు బతుకమ్మ ఉయ్యాలో..అని పాటలుపాడుతూ బతుకమ్మ మిగతా 2లో.



## నేటినుండి కాళేశ్వరం

# సరస్వతి పుష్కరాలు..

- 12 ఏళ్ల తరువాత జరుగుతున్న పుష్కరాలు
- పుష్కరాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి
- రూ.25 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం
- హారతి కార్యక్రమాన్ని ప్రారంభించనున్న సిఎం రేవంత్
- సరస్వతి పుష్కరాలకు ఆర్టీసీ సన్నద్ధం
- హైదరాబాద్ నుంచి కాళేశ్వరానికి ప్రత్యేక బస్సులు

# జూన్ 2 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా భూభారతి రెవెన్యూ సదస్సులు..

**రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..**




## కాంగ్రెస్ కు బుల్డోజర్ల కంపెనీలతో

# ఒప్పందం ఉందా?

### వరంగల్‌లో కూల్చివేతలపై బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కెటిఆర్ ఆగ్రహం



(హైదరాబాద్)**మే 14(జర్నలిస్ట్ వార్త):** బుల్డోజర్ కంపెనీలతో ప్రభుత్వం రహస్య ఒప్పందం చేసుకుందా? అని కెటిఆర్ ప్రశ్నించారు. పేదల ఇళ్లు, దుకాణాలను ఎందుకు కూల్చుతున్నారని, వారి జీవితాలను బుల్డోజర్ల కింద ఎందుకు నలిపేస్తున్నారని ఆయన నిలదీశారు. తెలంగాణలో ప్రతిరోజూ పేదల ఇళ్లతో పాటు వారి జీవితాలపై బుల్డోజర్ల తో దాడి చేయడం ఏంటని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి బుల్డోజర్ కంపెనీలతో రహస్య ఒప్పందం ఏమైనా ఉందా అని నిలదీశారు.తాజాగా వరంగల్ లో కూల్చివేతలపై ఎక్స్ వేదికగా పోస్టు చేసిన కేటీఆర్ మిస్ వరల్ కంటెస్టెంట్స్ వరంగల్ లోని వెయ్యి స్తంభాల గుడి, రామప్ప ఆలయాన్ని సందర్శిస్తున్న నేపథ్యంలో **మిగతాది 2లో...**





## తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు చరిత్రకు

# నిలువెత్తు నిదర్శనం ఓరుగల్లు

- రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ
- ఖిలా వరంగల్ ను సందర్శించిన వివిధ దేశాల
- సుందరీమణుల పోటీదారుల బృందం
- కాకతీయ కళాతోరణం వద్ద ఫోటోలు దిగిన సుందరీమణులు
- కాకతీయ చారిత్రక కట్టడాలు తిలకించిన సుందరిమణులు
- సుందరీమణులకు ఘనంగా స్వాగతం పలికిన జిల్లా యంత్రాంగం



**వరంగల్/మే 14(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు, చరిత్రకు నిలువెత్తు నిదర్శనం ఓరుగల్లు అని రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు. తెలంగాణ రాజధాని హైద్రాబాద్ లో నిర్వహిస్తున్న ప్రపంచ సుందరీమణుల పోటీలలో పాల్గొంటున్న విదేశాలకు చెందిన 22 మంది సుందరీమణుల బృందం బుధవారం వరంగల్ జిల్లా కేంద్రంలోని ఖిలా వరంగల్ సందర్శించింది. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు ప్రపంచ సుందరీమణులకు వరంగల్ జిల్లా యంత్రాంగం ఘనంగా ఆతిథ్యమిచ్చింది. జిల్లా కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, ప్రావీణ్య నేతృత్వంలో హరిత కాకతీయలో వారికి జిల్లాల యంత్రాంగం ఘనంగా స్వాగతం పలికింది. వెయ్యి స్తంభాల దేవాలయం సందర్శన అనంతరం సుందరీమణుల బృందం ఖిలా వరంగల్ కు చేరుకొని, కోటలో ఏర్పాటు చేసిన ఫ్లియా మార్కెట్ను సందర్శించి ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన చేనేత కాలంకారి దర్రీస్, జిఐ ట్యాగ్ పొందిన చపాతి మిర్చి, పసుపుల ప్రత్యేకతల గురించి అధికారులు వివరించారు.

### ఓరుగల్లు అంటేనే తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు నిదర్శనం

ఓరుగల్లు అంటేనే తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, చరిత్రకు నిలువెత్తు నిదర్శనమైన ఓరుగల్లు చారిత్రాత్మక నగరానికి చేరుకున్న విదేశాల సుందరిమణులకు దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సుస్వాగతం అన్నారు. మిస్ వరల్డ్ పోటీలకు ఆతిథ్యం ఇవ్వడం తెలంగాణకు గర్వకారణమని, వరంగల్ భవ్య, దివ్య, నవ్య నగరంగా పేరు గాంచిందన్నారు. కాకతీయ సామ్రాజ్య రాజధాని నగరం, రమణీయ శిల్ప సౌందర్యం, అద్భుతమై ఆలయాలు, అలరించే రాజస కట్టడాలు, వెయ్యేళ్లకు పైగా చరిత్ర కలిగిన ఆలయమని, ఒకటి కాదు, రెండూ కాదూ, వేయి స్తంభాలతో కొలువైన కోవెల నగరమన్నారు.
త్రినగరిలో కొలువైన త్రికూటాలయం, వరంగల్ నగరానికి వన్నె తెచ్చిన కట్టడాలు అనేకమని తెలిపారు.కాకతీయ రాజుల కట్టడాలు నేటికీ ఆనాటి చరిత్రకు నిలువెత్తు నిలబడి ఉన్న సాక్ష్యాలన్నారు. వరంగల్ కోట కాకతీయ సామ్రాజ్య కాలంలో ఒక ఐతిహాసిక దుర్గం, కాకతీయులు అద్భుత నిర్మాణమని అన్నారు. వరంగల్ కోటలోని కీర్తి తోరణాన్ని తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర చిహ్నంగా ఎంచుకుందని తెలిపారు. తద్వారా తెలంగాణ సాంస్కృతిక గుర్తింపును ప్రపంచవ్యాప్తంగా చాటుతోంది. ఇక్కడి సంస్కృతి, సాంప్రదాయాలు వారసత్వ సంపద, చారిత్రక ప్రదేశాలు గొప్ప అనుభూతిని కలిగిస్తాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో వరంగల్ నగరాన్ని రెండవ రాజధానిగా అభివృద్ధి చేస్తున్నట్లు, త్వరలో మామూనూరు ఎయిర్పోర్ట్ రానుందని అన్నారు. మిస్ వరల్డ్ గ్లోబల్ ఈవెంట్. రాష్ట్ర సాంప్రదాయం పర్యాటక ప్రాముఖ్యతను ప్రపంచానికి చాటేందుకు ఇది ఒక చక్కటి అవకాశమని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 72వ, మిస్‌వరల్డ్ పోటీలు నిర్వహిస్తున్నదన్నారు. మిస్ వరల్డ్ పోటీల నిర్వహణతో ప్రపంచ వ్యాప్తంగా తెలంగాణ పర్యాటక ప్రదేశాలకు విశేష ప్రచారం దక్కనుంది. తెలంగాణ సాంస్కృతిక వైభవం, చారిత్రక గాథలు, ఆధునిక అభివృద్ధి, పర్యాటక ప్రాముఖ్యతను ప్రపంచానికి తెలుపడంతో రాష్ట్రాన్ని ప్రపంచ పటంలో ఒక మల్టీడైమెన్షనల్ టూరిజం హబ్ గా నిలిపే అవకాశం లభిస్తుందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమం తెలంగాణను ప్రపంచ దృష్టిలో నిలిపి, దాని బ్రాండ్ విలువను, ఆకర్షణను పెంచుతుంది. ఈ అంశాలు హైదరాబాద్‌ను ఒక గ్లోబల్ డెస్టినేషన్‌గా మార్చడంలో మిస్ వరల్డ్ పోటీలు కీలక పాత్రపోషిస్తాయన్నారు. అంతర్జాతీయ గుర్తింపు, చారిత్రక ప్రాముఖ్యత మరియు ప్రత్యేకమైన గ్రామీణ నేపథ్యం కారణంగా తెలంగాణలో నిర్వహిస్తున్నారు. మిస్ వరల్డ్ పోటీలలో ప్రధాన ఆకర్షణలలో ఒకటి చేనేత వస్త్రాలని,పోటీ సమయంలో అందరు పోటీదారులు తెలంగాణ చేనేత దుస్తులను ధరించాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది, ఇది రాష్ట్ర గొప్ప వస్త్ర సంస్కృతిని సూచిస్తుందన్నారు. అందులో భాగంగా ఈ రోజు వరంగల్ లో ప్రఖ్యాతిగాంచిన చేనేత కాలంకారి డర్రిస్, జిఐ పొందిన చపాట మిర్చి, పసుపు వంటి స్టాల్స్ ఫ్లియా మార్కెట్ లో ఏర్పాటు చేసి వాటి ప్రాచుర్యం గురించి మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్ కు వివరించడం జరిగిందని తెలిపారు. తెలంగాణ పర్యాటక రంగానికి ఇది ఒక గొప్ప అవకాశం. ఆహారం, ఆతిథ్యం, పర్యాటక ప్రదేశాలు, చారిత్రక ప్రదేశాలు, చేనేత వస్త్రాలు, పెట్టుబడులు వంటి ప్రతి రంగంలో తెలంగాణను ముందంజలో ఉంచాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. తెలంగాణతో పాటు వరంగల్ జిల్లాను ప్రదర్శించడానికి ఈ



కార్యక్రమాన్ని ఒక వేదికగా ఉపయోగించుకోవడం మాకు గర్వంగా ఉందని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా మిస్ అర్జెంటీనా, మిస్ కెనడా, మిస్ పనామా, యునైటెడ్ స్టేట్స్, పరాగ్వే తదితరులు తెలంగాణ సాంప్రదాయం, సంస్కృతి అద్భుతమైనదని కొనియాడారు. ప్రపంచ సుందరీమణుల పోటీల్లో భాగంగా ఓరుగల్లు సందర్శించిన సుందరిమణులను వరంగల్ కోటలో రాష్ట్ర మంత్రి కొండ సురేఖ, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, మేయర్ గుండు సుధారాణి, జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు హుస్సేన్ నాయక్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎం ఎల్ ఏ. కె ఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, కుడా ఛైర్మన్ వెంకట్రామిరెడ్డి, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డాక్టర్ ఆహ్వాని తానాజీ వాఖేడే, చేతుల మీదుగా వరంగల్ ప్రఖ్యాతిగాంచిన చేనేత కలంకారి డర్టీస్, చపాట మిర్చి, పాకాల, కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ద్వారా రూపొందించిన సావనీర్ లో కూడిన బహుమతులను సుందరీమణులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, డిసిపి అంకిత్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### రాతి ద్వారాలు పరిశీలించిన సుందరిమణులు

కాకతీయ సామ్రాజ్య కళా వైభవానికి, శిల్పకళ నైపుణ్యానికి, నిలువెత్తు సాక్ష్యంగా నిలిచిన ఖిలా వరంగల్ కోటను కాకతీయులు తమ పరిపాలనలో ఈ కోటను అద్భుత నిర్మాణాలతో తీర్చిదిద్దిన తీరును, కోటలోని మూడు వృత్తాకార పొరలు భారీ రాతి ద్వారాలు (కీర్తి తోరణాలను) పరిశీలించిన సుందరీమణులు ఆ ప్రదేశంలో ఫోటోలు దిగారు. తదనంతరం కాకతీయులు తమ పరిపాలనలో ఈ కోటలో అద్భుత నిర్మాణాలు, చరిత్ర, స్వయంభూ శివాలయం వంటి కాకతీయుల నిర్మాణాలు, ప్రాముఖ్యత లను సౌండ్ అండ్ లైట్ ద్వారా ప్రదర్శిస్తూ, వివరించిన తీరును సుందరీమణులు తిలకించారు.
అనంతరం యుద్ధ సమయంలో కాకతీయులు నిర్వహించే కళాకారులు ప్రదర్శించిన పేరిణి శివతాండవం నృత్య రూపకం, రాణి రుద్రమ నృత్య రూపకాలు ప్రపంచ సుందరీమణులను మంత్రముగ్ధుల్ని చేశాయి.





# రాయల వెంకట శేషగిరి రావు విగ్రహాన్ని సందర్శించి పూల మాలతో ఘనంగా నివాళులు అర్పించిన నామా నాగేశ్వరరావు

**తల్లాడ/మే14(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండలం మిట్టపల్లి గ్రామంలో సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఆధ్వర్యంలో ఈ నెల 9 వ తేదీన బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ భారీ జన సంద్రోహం మధ్య పర్యటించి ఖమ్మం జిల్లా మాజీ డీసీఎంఎస్ ఛైర్మన్, గంగాదేవిపాడు సొసైటీ మాజీ అధ్యక్షులు స్వర్గీయ శ్రీ రాయల వెంకట శేషగిరి రావు విగ్రహాన్ని ఆవిష్కరించిన విషయం అందరికి తెలిసిందే.

ఆ సమయంలో ఖమ్మం బి.ఆర్.ఎస్ పార్టీ మాజీ లోకసభ పక్ష నేత నామా నాగేశ్వరరావు డిల్లీ పర్యటనలో ఉండగా బుధవారం నామా నాగేశ్వరరావు మిట్టపల్లి గ్రామంలో రాయల వెంకట శేషగిరి రావువిగ్రహాన్ని సందర్శించి, పూల మాలతో ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో రాయల వెంకట శేషగిరి రావు ప్రజలకు





చేసిన సేవలను గుర్తుచేశారు.అదేవిధంగా డీసీసీబీ, డీసీఎంఎస్ ద్వార జిల్లాలో రైతులకు చేసిన సేవలు, ఖమ్మం జిల్లాలో రాయల వెంకట శేషగిరి రావు అభివృద్ధి మార్క్ ఎప్పటికి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాయల వెంకట శేషగిరి రావు కుమారులు రఘునందన్, రేవంత్ కుమార్, తల్లాడ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రెడ్డెం వీరా మోహన్ రెడ్డి, కార్యదర్శి దగ్గి దేవర వెంకట్ లాల్, జోనల్ ఛైర్మెన్,వైరా మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ నాయుడు శ్రీనివాసరావు, బి ఆర్ ఎస్ పార్టీ జోనల్ ఛైర్మెన్ లు కేతినేని చలపతి రావు, బద్దం కోటిరెడ్డి, మాజీ సర్పంచ్ ముల్వా మురళీ, దీవేల వెంకటేశ్వరావు , బాణాల వెంకటేశ్వరావు, మోరంపూడి ప్రసాద్, గంగాదేవిపాడు సొసైటీ డైరెక్టర్లు, తల్లాడ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సత్తుపల్లి డిపో కండక్టర్ హరి నిజాయితీ

## 20 వేలు విలువ చేసే మొబైల్ తిరిగి ప్రయాణికునికి అప్పగింత



**సత్తుపల్లి/మే14(జర్నలిస్ట్ వార్త):** టీ ఎస్ 04UE 3037 బస్సులో సత్తుపల్లి ఖమ్మం నైట్ డ్యూటీ చేస్తుండగా రెండవ ట్రిప్ ఖమ్మం వెళ్తుండగా కొనిజర్ల లో బస్సు ఎక్కి ఖమ్మం లో దిగిపోయిన ప్యాసింజర్ శ్రీనివాసరావు తన శామ్ సంగ్ ఫోన్ తను కూర్చున్న సీటు లో మర్చిపోవడం జరిగింది. ఖమ్మం వెళ్ళిన తర్వాత సీటులో మొబైల్ ఉండడం గమనించి కండక్టర్ హరి ఇ 826978 తన వద్ద ఉంచగా అదే ఫోను కు ఫోన్ రావడంతో లిఫ్ట్ చేసి తన వద్ద ఫోను ఉన్నదని తెలియజేయడంతో రాత్రి ఆ సెల్ ని ఖమ్మం డిపో నైట్ డ్యూటీ కంట్రోలర్ ద్వారా సదరు ప్రయాణికుడి కి అప్పగించడం జరిగింది. 20వేల రూపాయలు విలువ చేసే ఫోను తిరిగి దొరుకుతుందని అనుకోలేదని తనకు ఫోన్ తిరిగి అప్పగించడం పట్ల కండక్టర్ హరికి, బుధవారం ఆర్టీసీ యాజమాన్యానికి సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు

# శేషగిరి రావు విగ్రహాన్ని సందర్శించి, పూల మాలతో ఘనంగా నివాళులు అర్పించిన నామా నాగేశ్వరరావు

**తల్లాడ/మే14(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండలం మిట్టపల్లి గ్రామంలో సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఆధ్వర్యంలో ఈ నెల 9 వ తేదీన బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి వర్యులు కేటీఆర్ భారీ జన సంద్రోహం మధ్య పర్యటించి ఖమ్మం జిల్లా మాజీ డీసీఎంఎస్ ఛైర్మన్, గంగాదేవిపాడు సొసైటీ మాజీ అధ్యక్షులు స్వర్గీయ రాయల వెంకట శేషగిరి రావు విగ్రహాన్ని ఆవిష్కరించిన విషయం అందరికి తెలిసిందే.ఆ సమయంలో ఖమ్మం బి.ఆర్.ఎస్ పార్టీ మాజీ లోకసభ పక్ష నేత నామా నాగేశ్వరరావు డిల్లీ పర్యటనలో ఉండగా బుధవారం నామా నాగేశ్వరరావు మిట్టపల్లి గ్రామంలో రాయల వెంకట శేషగిరి రావువిగ్రహాన్ని సందర్శించి, పూల మాలతో ఘనంగా నివాళులు అర్పించినారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో రాయల



వెంకట శేషగిరి రావు ప్రజలకు చేసిన సేవలను గుర్తుచేశారు.

అదేవిధంగా డీసీసీబీ, డీసీఎంఎస్ ద్వార జిల్లాలో రైతులకు చేసిన సేవలు, ఖమ్మం జిల్లాలో రాయల వెంకట శేషగిరి రావు అభివృద్ధి మార్క్ ఎప్పటికి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాయల వెంకట శేషగిరి రావు కుమారులు రఘునందన్, రేవంత్ కుమార్, తల్లాడ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రెడ్డెం వీరా మోహన్ రెడ్డి, కార్యదర్శి దగ్గి దేవర వెంకట్ లాల్, జోనల్ ఛైర్మెన్,వైరా మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ నాయుడు శ్రీనివాసరావు, బి ఆర్ ఎస్ పార్టీ జోనల్ ఛైర్మెన్ లు కేతినేని చలపతి రావు, బద్దం కోటిరెడ్డి, మాజీ సర్పంచ్ ముల్వా మురళీ, దీవేల వెంకటేశ్వరావు , బాణాల వెంకటేశ్వరావు, మోరంపూడి ప్రసాద్, గంగాదేవిపాడు సొసైటీ డైరెక్టర్లు, తల్లాడ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచెయ్యాలి

## -డాక్టర్ వాసిరెడ్డి రామనాథం



**ఖమ్మం/మే13(జర్నలిస్ట్ వార్త):** రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచెయ్యాలని టిడిపి ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం,నియోజకవర్గ పరిశీలకులు కాపా కృష్ణమోహన్ అన్నారు. బుధవారం ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గంలోని 3 టౌన్ వన్ టౌన్ డివిజన్ల సమావేశం త్రీ టౌన్ గుమస్తాల సంఘ భవనంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కూరపాటి వెంకటేశ్వర్లు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడమైనది ఈ సమావేశానికి టిడిపి ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం నియోజకవర్గ పరిశీలకులు కాపా కృష్ణమోహన్ హాజరయ్యి ఆయా ప్రాంతాల డివిజన్ కమిటీల కోసం ప్రపోజల్స్ తీసుకోవడం జరిగింది ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ రాబోయే కార్పొరేషన్ ఎన్నికలు లక్ష్యంగా చేసుకొని డివిజన్లో మంచి కమిటీలు వేసుకొని నియోజకవర్గంలో పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని కోరారు ముందుగా స్వర్గీయ నందమూరి తారకరామారావు , చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం ఖమ్మం నియోజకవర్గం లో పార్టీ బలంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు వడ్డం విజయ్, గుత్తా సీతయ్య ,మందడపు సుధాకర్ గుండె పిన్ని నాగేశ్వరావు నా గండ్ల మురళి ప్యారిస్ వెంకన్న బాతరాజు కనకయ్య తాళ్లూరి శ్రీనివాస్ డివిజన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల చేతుల్లోనే విద్యార్థుల భవిష్యత్

## - ఉపాధ్యాయులైనా నిత్య విద్యార్థులని మరిచిపోవద్దు

**గోవిందరావుపేట/మే 14(జర్నలిస్ట్ వార్త):** మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేయాలని, ఉపాధ్యాయుల చేతుల్లోనే విద్యార్థుల భవిష్యత్ ఉంటుందని మంత్రి సీతక్క అన్నారు. బుధవారం గోవిందరావుపేట మండలం చల్వాయి మోడల్ స్కూల్లో అదేవిధంగా జిల్లా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయులకు గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ సమాజ స్థాపనలో విద్యార్థులను ఉత్తమమైన, ఆదర్శనీయమైన విద్యార్థులుగా సిద్ధం చేయాలని సూచించారు. ఉపాధ్యాయులు ఉత్తమ విద్యార్థులను తయారు చేయగలుగుతారని, సామర్థ్యాల పెంపుకై నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని ప్రతి ఉపాధ్యాయుడు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉపాధ్యాయుడు నిత్య





విద్యార్థే అన్నారు. తాను నేర్చుకుంటూ విద్యాబోధన చేసినప్పుడే విద్యార్థులలో గుణాత్మకమైన మార్పు సాధించవచ్చన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాలు, నూతన విషయాలను తెలియజేస్తాయని, ప్రతి ఉపాధ్యాయుడు శిక్షణలో అందిస్తున్న అంశాలను ఆకలింపు చేసుకొని, పాఠశాల స్థాయికి తీసుకెళ్లి విద్యార్థుల్లో ఆశించిన మార్పుల సాధన లక్ష్యంగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, జిల్లా విద్యా శాఖ అధికారి ఫణిని, మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా, బ్లాక్, మండల గ్రామ, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్ల పుట్టడం అదృష్టం

## మండల స్పెషల్ ఆఫీసర్ శివ కుమార్





**తల్లాడ/మే14(జర్నలిస్ట్ వార్త):** ఆడపిల్ల పుట్టడం అదృష్టం మని మండల స్పెషల్ ఆఫీసర్ శివ కుమార్ అన్నారు. బుధవారం తల్లాడ మండలం మాల్సూర్ తండా లో బానోత్ నిహారిక , రవి మొదటి సంతానం ఆడ శిశువు కు జన్మనిచ్చిన సందర్భంగా మండల స్పెషల్ ఆఫీసర్ శివ కుమార్ పండ్లు, స్వీట్స్ ఇచ్చి శాలువా తో సత్కరించారు. ప్రశంస పత్రం అందించారు. ఆడపిల్ల పుట్టడం అదృష్టం అని ఆడవాళ్లు అన్నిరంగాల్లో ముందుండే లాగా ప్రోత్సహించా లని చెప్పారు. ఈ కార్యక్రమం లో సీడీపీఓ , పాల్గొని ఆడపిల్లల పట్ల వివక్ష చూపకుండా ఉన్నత మైన చదులు చదివించాలి అని చెప్పారు, ఎంపీడీఓ సురేష్ బాబు , మాట్లాడుతూ ఆడ పిల్ల అంటే మరో అమ్మ మన ఇంటికి వచ్చింది అని అమ్మపట్ల ప్రేమ గౌరవం కలిగి ఉండాలని మంచి విద్యావంతులు గా తీర్చి దిద్దాలని చెప్పారు.. ఈ కార్యక్రమానికి ఏసీడీపీ నవ్యశ్రీ , ఐ సి డి ఎస్, సూపెర్వైజర్లు రత్నకుమారి, రోజా, సత్యవతి, అంగన్వాడీ టీచర్స్ కమల, సుభద్ర, ఆశ కార్యకర్తలు, పంచాయతీ సెక్రటరీ గ్రామస్తులు పాల్గొని పాప తల్లి దండ్రుల కు శుభాకాంక్షలు తెలిపారు.

# రాజీవ్ నగర్ లో నిర్మాణం జరిగేది కళ్యాణమండపమా ? వ్యవసాయ గిడ్డంగి నా

## సింగరేణి పి ఓ నీ వివరణ కోరుచున్న సత్తుపల్లి బీజేపీ నేతలు







**సత్తుపల్లి/మే14(జర్నలిస్ట్ వార్త):** బీజేపీ సత్తుపల్లి పట్టణ అధ్యక్షులు బానోత్ విజయ్ ఆధ్వర్యంలో,అధ్యక్షతన సత్తుపల్లి సింగరేణి నిధుల దుర్వినియోగంపై పాత్రికేయ సమావేశం నిర్వహించటం జరిగింది. ముఖ్య అతిథిగా ఈ సమావేశం లో జిల్లా అధికార ప్రతినిధి పడిగల మధుసూదన్ రావు మాట్లాడుతూ సింగరేణి నిధులు పక్కదారి పడుతున్నాయని, సింగరేణి సంస్థ సత్తుపల్లిలో ఎవరి జేబులు నింపేందుకు ఈ పక్కదారి పట్టించే ప్రయత్నాలు చేస్తుందన్నారు. సింగరేణి పీ.ఓ నిధుల వినియోగంపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆచంట నాగ స్వామి మాట్లాడుతూ వ్యవసాయ గిడ్డంగుల నిర్మాణం కోసం గ్రామ పంచాయతీ లకు సింగరేణి నిధులు కేటాయించింది కానీ ఆ నిధులు అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్లతో మున్సిపాలిటీ పరిధిలోనీ రాజీవ్ నగర్ కాలనీ క్రీడా ప్రాంగణం లో గిడ్డంగి నిర్మాణం చేపట్టేందుకు ప్రణాళిక జరుగుతుంది. పైగా ఇది శుభకార్యాలు నిర్వహించుకునేందుకు కళ్యాణ మండపం నిర్మాణం చేపడుతున్నామంటూ స్థానిక ప్రజలను నమ్మగలుగుతున్నారు. సింగరేణి నిధులు మంజూరు తో పాటు నిర్మాణ పర్యవేక్షణ బాధ్యత కూడా సింగరేణి పైనే ఉంటుంది, కానీ ఒక్క రైతు కూడా లేని రాజీవ్ నగర్ ప్రాంతంలో గోడౌన్ నిర్మాణం చేపట్టేందుకు ప్రణాళికలు చేయడం అనేక అనుమానాలకు తావిస్తోంది. సింగరేణి పిఓ వెంటనే రాజీవ్ నగర్ 7 వార్డు పేరు మీద ఫంక్షన్ హాల్ మంజూరు అయిందా లేదా కొత్తూరు గ్రామపంచాయతీ పేరుతో మంజూరైన వ్యవసాయ గిడ్డంగి నిర్మాణం జరుగుతుందా అనే విషయాన్ని తెలియచేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి నిధుల దారి మళ్లింపు నిధులు దుర్వినియోగంపై బిజెపి జాతీయ నాయకులు పొంగలేటి సుధాకర్ రెడ్డి ద్వారా కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి కి నిధులు దుర్వినియోగం పై విచారణ చేపట్టాలని మెమోరాండం ఇవ్వనున్నామని అన్నారు. ఇప్పటికే స్థానిక యువత క్రీడా ప్రాంగణంలో ఎటువంటి నిర్మాణాలు చేపట్టవద్దని కోరుతూ జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింద ని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ కన్వీనర్ భాస్కర్ల వీరంరాజు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జొన్నలగడ్డ నరేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి శివ యాదవ్, పట్టణ ఉపాధ్యక్షులు ఆచంట సుబ్రహ్మణ్యం, విజయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి జిల్లా అధ్యక్షున్ని కలిసిన బిక్షపతి



**పర్వతగిరి/మే14(జర్నలిస్ట్ వార్త):** భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ను పర్వతగిరి మండల భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షులుగా నియమితులైన చీమల బిక్షపతి యాదవ్ బుధవారం స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తన మీద నమ్మకంతో మండల పార్టీ అధ్యక్షుడిగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా పార్టీ క్షేత్రస్థాయిలో బలోపేతం కోసం కష్టపడి కార్యకర్తలు అందరిని కలుపుకొని పనిచేయాలని , నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ ఫలాలను ప్రతి పేదవాడికి అందేలా చూడాలని ఆదేశించడం జరిగింది ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జాటోత్ రవి, బొట్ల మధు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బూతు స్థాయిలో బలోపేతం చేయాలి

### - అదే లక్ష్యంగా కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు కృషి చేయాలి

### - వరంగల్ కుడా ఛైర్మన్, జిల్లా సంస్థాగత ఎన్నికల పరిశీలకులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి



**వరంగల్/మే 14(జర్నలిస్ట్ వార్త):** గ్రామీణ ప్రాంతాల్లోని బూతు స్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వరంగల్ కుడా ఛైర్మన్, జిల్లా సంస్థాగత ఎన్నికల పరిశీలకులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి అన్నారు. బుధవారం భూపాలపల్లి నియోజకవర్గం మొగుళ్లపల్లి అమ్మ గార్డెన్స్ లో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి అధ్యక్షతన మండల, బ్లాక్ కాంగ్రెస్, అనుబంధ సంస్థల అధ్యక్షులతో స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న వరంగల్ కుడా ఛైర్మన్, జిల్లా సంస్థాగత ఎన్నికల పరిశీలకులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ బూతు స్థాయి నుండి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పార్టీ జెండా పట్టి పార్టీని గెలిపించే వారే నిజమైన కాంగ్రెస్ వాది అన్నారు. 2017కు ముందు నుండి పార్టీ మారకుండా కాంగ్రెస్ పార్టీ లో కష్టపడ్డ వారినే ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల, బ్లాక్, అనుబంధ సంస్థల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ నూతన కమిటీలు





**తల్లాడ/మే14(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండలం తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు నూతన గ్రామ కమిటీలు మండల కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు కేతినేని హరీష్ బుధవారం ప్రకటించారు. సత్తుపల్లి నియోజకవర్గం పర్యవేక్షకులు కేతినేని హరీష్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ తల్లాడ మండలం కమిటీలు తెలుగుదేశం పార్టీ గోపాలపేట గ్రామ అధ్యక్షుడు రాయల సీతారామారావు, అన్నారుగూడెం గ్రామ అధ్యక్షుడు గొడ్ల వెంకటరత్నం మండల నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండలం నాయకులు ,కూచిపూడి వెంకటేశ్వరరావు, ధూపాటి భద్రరాజు, శ్రీనివాసరాజు, దుగ్గిని వెంకటేశ్వర్లు, వెంకటేశ్వరావు,తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాస ఎంపికకు సిబిల్ స్కోర్ అవగాహన లేని ప్రచారం

### -తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయల రాము



**తల్లాడ/మే14(జర్నలిస్ట్ వార్త):** యువతకు స్వయం ఉపాధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన రాజీవ్ ఉపాసన పథకం లబ్ధిదారుల ఎంపిక సిబిల్ స్కోర్ ఆధారంగా జరుగుతుందని చేస్తున్న ప్రచారం అవాస్తవమని తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయల రాము అన్న అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులకు వరంగా రాజీవ్ యువ వికాసం ఈనెల 15 నాటికి జిల్లా సెలక్షన్ కమిటీకి , 28 నాటికి శాంక్షన్ ప్రక్రియ పూర్తి చేసి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 2 నుంచి నియోజకవర్గ వల్ల వారిగా శాంక్షన్ లెటర్ల పంపిణీ ప్రభుత్వపరంగా 57 వేల ఉద్యోగాలు ఇచ్చాము, జాబ్ క్యాలెండర్ ని కూడా ప్రకటిస్తాం అయినా ఉద్యోగ అవకాశాలు రానీ నిరుద్యోగుల కోసమే దేశంలో ఎక్కడ లేని విధంగా యువత స్వయం శక్తితో ఎదిగేలా రాజీవ్ యువ వికాసం పథకం సిబిల్ స్కోర్ సామాజిక మాధ్యమాల అవగాహన లేని ప్రచారం. గత నాలుగేళ్లుగా ఎస్సీ ఇతర కార్పొరేషన్ల లోన్లు తీసుకునే వారికి కాకుండా కొత్తవారికి రుణాలు ఇవ్వాలని ప్రభుత్వ ధ్యేయం అని అన్నారు.

## బాధిత కుటుంబానికి ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే నాయిని

### - ఆపధకాలంలో కాలంలో అండగా నిలిచిన ఎమ్మెల్యే

### - కృతజ్ఞతలు తెలిపిన నహీయా ఫిర్దోస్ కుటుంబ సభ్యులు





**వరంగల్/మే 14(జర్నలిస్ట్ వార్త):** వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి చెందిన మహమ్మద్ అన్వర్ హుస్సేన్ కుమార్తె మొహమ్మద్ నహీయా ఫిర్దోస్ కంటి సమస్యతో బాధపడుతున్న క్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. బుధవారం బాధిత కుటుంబానికి రూ. 7 లక్షల రూపాయల (ఎల్ఓసి) కాపీని అందజేశారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరుపేదలకు వైద్య విషయంలో అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. స్థానిక ఎమ్మెల్యేగా తన దృష్టికి వచ్చిన అనారోగ్య సమస్యల పట్ల ఆయన వంతు సహాయ సహకారం అందించే దిశగా కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రారంభానికి సిద్ధమైన నందమూరి తారక రామారావు విగ్రహం

### -ముఖ్యఅతిథిగా పాల్గొననున్న నందమూరి తనయుడు రామకృష్ణ



**కల్లూరు/మే14(జర్నలిస్ట్ వార్త):** మండల పరిధిలోని యజ్ఞనారాయణపురం గ్రామంలో నేడు అనగా(గురువారం),ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తెలుగు ప్రజల ఆరాధ్య దైవం, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు విగ్రహ ఆవిష్కరణకు ముఖ్య అతిథులుగా రానున్న నందమూరి తారక రామారావు తనయుడు నందమూరి రామకృష్ణ.ఈ కార్యక్రమానికి గాను రెండు తెలుగు రాష్ట్రాలలో ఉన్న అతిరథ మహారథులు, నాయకులు పెద్ద ఎత్తున నారాయణ పురానికి రాబోతున్నారని విలేకరుల సమావేశంలో తెలియజేశారు.ఈ కార్యక్రమంలోతెలుగుదేశం పార్టీ నాయకులు వాసిరెడ్డి రామనాథం , కూరపాటి వెంకటేశ్వర్లు, గుప్త సీతయ్య ,కేతినేని హరీష్, రావి సూర్యనారాయణ,( మాజీ సర్పంచ్), సామినేని నవీన్ కుమార్, సామాన్నేని రామకృష్ణ, ఆళ్ల కమలాకర్, మండపూడి సాయి, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి అండగా ఎల్వోసీ అందజేసిన తుమ్మల యుగంధర్



**ఖమ్మం/మే 14(జర్నలిస్ట్ వార్త):**ఖమ్మం నగరంలోని లెనిన్ నగర్ కు చెందిన షేక్ నాగుల్ షరీఫ్ అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. ఆమె వైద్యానికి ఆర్థిక స్థోమత లేక వారి కుటుంబ సభ్యులు జిల్లా కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్ ను ఆశ్రయించారు. స్పందించిన ఆయన వెంటనే సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేయించారు. దీంతో మంత్రి తుమ్మల రూ 2-50 లక్షల విలువైన ఎల్ఓసి మంజూరు చేయించగా, బాధిత కుటుంబానికి ఆయన బుధవారం అందజేశారు.

## పలు వివాహాలకు హాజరైన ఝాన్సీ రెడ్డి



**రాయపర్తి/మే14(జర్నలిస్ట్ వార్త):**మండలంలోని పానిష్ తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కూనూసోత్ భూమిక- ప్రవీణ్ నాయక్,కుందూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగాల వెంకటయ్య కుమారుడు లింగాల అఖిల్ - కల్యాణి ల వివాహ వేడుకలో దంపతుల వివాహ వేడుకలో బుధవారం కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీరాజేందర్ రెడ్డి పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి,బ్లాక్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్,మండల అధ్యక్షుడు ఈదుల కంటి రవీందర్ రెడ్డి,ఆకుల సురేందర్ రావు,భూక్యా సమ్మయ్య,కుంట రమేష్,ఎండీ నయీమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హనుమాన్ భక్తులకు అన్న ప్రసాద వితరణ



రాయపర్తి/మే14(జర్నలిస్ట్ వార్త):మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణ కేంద్రంలోని ఆంజనేయు స్వామి ఆలయంలో హనుమాన్ భక్తులకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లెథాకుల రంగారెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల పార్టీ నాయకులు చందు రాము,కొమ్ము రాజు, ఎండీ యూసఫ్, తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



**రాయపర్తి/మే14(జర్నలిస్ట్ వార్త):**మండలంలోని కొండూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు గొల్లపల్లి పురుషోత్తం కూతురు శిరీష - హరీష్ వివాహ వేడుకలో బుధవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సుధాకర్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతీ పుష్కరాల లో విధులు నిర్వహిస్తున్న అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### -జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.







**భూపాలపల్లి/మే14(జర్నలిస్ట్ వార్త):**సరస్వతీ పుష్కరాల లో విధులు నిర్వహిస్తున్న అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.బుధవారం కాలేశ్వరం దేవస్థానంలోని కళ్యాణ మండపంలో విధులు కేటాయించిన వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించి కేటాయించిన విధుల పట్ల దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన జిల్లాలో పెద్ద ఎత్తున సరస్వతి పుష్కరాలు జరుపుతున్నామని, అందుకు తగినట్లుగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రతిరోజు లక్షకిపైగా భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అధికార యంత్రం ఆసాంతం అప్రమత్తంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. ప్రతి అధికారికి కేటాయించిన లొకేషన్స్ లో ముందస్తుగా పర్యటించి ఏర్పాట్లు పరిశీలన చేయాలని తెలిపారు. గైర్హాజరైన అధికారులకు, సిబ్బందికి ఆయా శాఖలకు తగు చర్యలు నిమిత్తం సిఫారసు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. 15వ తేదీ ఉదయం పుష్కరాలు ప్రారంభమవుతాయని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పుష్కరాలను ప్రారంభించనున్నారని తెలిపారు. 15వ తేదీ సాయంత్రం 5 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి సరస్వతి మాత విగ్రహం ఆవిష్కరణ, పుష్కర స్నానం తదుపరి స్వామి వారి దర్శనం, గోదావరి హారతి కార్యక్రమాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేస్తారని అనంతరం టెంట్ సిటీ పరిశీలిస్తారని తెలిపారు. కాశీ పండితులతో ప్రత్యేకంగా హారతి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 12 సంవత్సరాలకు ఒకసారి జరుగుతున్న ఈ పుష్కరాలను రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నదని అన్నారు. కుంభమేళా వెళ్లలేని వారు ఇక్కడికి వచ్చే అవకాశం ఉందని ఆ ప్రకారం అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు. ఈ 12 రోజుల విధులు చాలా ముఖ్యమని ఎలాంటి ఇబ్బందులు రాకుండా సమన్వయంతో పని చేయాలని సూచించారు. సరస్వతి ఘాట్ మెయిన్ ఘాట్ వద్ద భక్తులు పుష్కర స్నానాలు చేసేందుకు తగిన ఏర్పాట్లు చేసినట్లు ఆయన వివరించారు. భక్తులకు స్నానాల షవర్లు, బట్టలు మార్చుకునే గదులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పిండ ప్రధాన కార్యక్రమాలు చేసేందుకు కూడా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. స్టాళ్లు, టెంట్ సిటీ, డార్మెటరీ, ఫుడ్ కోర్ట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అధికారులు తు.చ తప్పక విఐపి ప్రోటోకాల్ పాటించాలని సూచించారు. కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తున్నామని కంట్రోల్ రూమ్ కి వచ్చిన సమస్యను తక్షణమే ఆయా శాఖల అధికారులు దృష్టి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దేవాలయంలో భక్తులు క్యూలైన్ పాటించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. 50 మంది గజ ఈతగాళ్ళు నాటు పడవలతో పహారా కాస్తున్నట్లు తెలిపారు. విధులు నిర్వహించే అధికారులు సిబ్బందిని పర్యవేక్షణ చేస్తూ ఎలాంటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తాత్కాలిక బస్టాండ్ నుంచి ఘాట్స్ వరకు భక్తుల సౌకర్యార్థం ఉచితంగా 30 షటిల్ బస్సులు నడుపుతున్నామని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పుష్కరవిధులు కేటాయించిన అధికారులకు రెండు షిఫ్టుల్లో విధులు కేటాయించామని అప్రమత్తంగా ఉండాలని, సమయానికి విధులకు హాజరు కావాలని తెలిపారు. ఎవరైనా గైర్హాజరు అయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విధులు కేటాయించిన సిబ్బందికి భోజన, వసతి ఏర్పాటు చేస్తున్నామని సమయ పాలన పాటించాలని సూచించారు. స్విమ్మర్లు లైఫ్ బాయ్స్, జాకెట్స్ ధరించాలని గోదావరిలో ఏ ఒక్కరు మిస్ అయిన విధులకు ఇబ్బంది కలుగుతుందని అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో దేవాదాయశాఖ డైరెక్టర్ వెంకటరావు, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డిఓ రవి అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# భవన నిర్మాణ రంగాల సంక్షేమ కోసం ప్రభుత్వం కృషి చేయాలి

## రాష్ట్ర అధ్యక్షులు దరిపల్లి చంద్రం - గిన్నారపు మహేందర్ కుఆత్మీయ అభినందన సభ




**ధర్మసాగర్/మే14(జర్నలిస్ట్ వార్త):** భవన నిర్మాణ కార్మిక రంగాల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని భవన నిర్మాణం రంగాల తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు దరిపల్లి చంద్రం అన్నారు. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని మలక్ పల్లి గ్రామంలో బుధవారం శ్రమశక్తి అవార్డు గ్రహీత గిన్నారపు మహేందర్ ఆత్మీయ అభినందన సభ నిర్వహించారు. సమావేశానికి మన రాష్ట్ర అధ్యక్షులు దరిపెల్లి చంద్రం గారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు తెలంగాన రాష్ట్రం లో మన సంఘానికి ఒక ప్రత్యేకమైన అభిమానం వుంది నాటి ప్రభుత్వానికి నిజామాబాద్ జిల్లా కి ఒకటీ వరంగల్ జిల్లా కి ఒకటీ రెండు శ్రమ శక్తి అవార్డులు రావడం గర్వకారణం అని తెలియజేశారు ఈ రోజు మన ప్రియా మిత్రుడు గిన్నారపు మహేందర్ కు మేడే పండగ రోజు రవీంద్ర భారతి లో ప్రతిష్ఠాత్మకంగా ఉద్యమకారుల కొరకు ప్రవేశ పెట్టిన శ్రమశక్తి అవార్డు ను అందుకున్నారు వారిని గౌరవంగా సన్మానం చేయడం జరిగింది ఈ సమావేశానికి రాష్ట్ర కార్యదర్శిలు తోట పరుషరములు రసమల్ల కొమురయ్య రాష్ట్ర ప్రచార కార్యదర్శి నల్ల స్వామి జనగాం జిల్లా అధ్యక్షులు తుడి అంజయ్య జనగాం జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మగల కృష్ణ ధర్మసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ కొత్తపల్లి భిక్షపతి గిన్నారపు రవి. బి .కుమార్ ప్రజా ప్రతినిధులు . బీం రెడ్డి కరుణకర్ రెడ్డి.నరబోయిన ఎల్లాస్వామి.మంద ఆరోగ్యం గిన్నారపు రామస్వామి. మునిగేలా అశోక్ కుమారస్వామి గార్లు తదితరులు పాల్గొన్నారు

# బాల వికాస వారి సహకారంతో కారల్ మార్క్స్ కాలనీలో చేతి పంపు ప్రారంభం

## చేతి పంపును ప్రారంభించిన బాలవికాస వాటర్ ప్లాంట్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు పుచ్చకాయల కృష్ణారెడ్డి

**నర్సంపేట/మే14(జర్నలిస్ట్ వార్త):** నర్సంపేట పట్టణంలోని మాదన్నపేట రోడ్డు ఒకటవ వార్డు పరిధిలోని కార్లు మార్క్స్ కాలనీలో బాలవికాస సహకారంతో బుధవారం చేతి పంపును ప్రారంభించారు. కారల్ మార్క్స్ కాలనీలో గత 14 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న పేదలకు మంచినీటి సౌకర్యం లేకపోవడంతో కాలనీవాసులు కందికట్ల వీరేష్ న్యాయవాది సహకారంతో బాలవికాస వారిని కలిసి దరఖాస్తు చేసుకోగా స్పందించిన బాలవికాస సంస్థ కారుల మార్క్స్ కాలనీలో బోరు వేసి పైపు కలెక్షన్ ద్వారా బోరింగ్ బాలవికాస వాటర్ ప్లాంట్ రాష్ట్ర కమిటీ సభ్యులు పుచ్చకాయల కృష్ణారెడ్డి బాలవికాస చేతి పంపుల జిల్లా ఇంచార్జ్ మామిడాల ప్రశాంత్ గౌడ్ కందికట్ల వీరేష్ (న్యాయవాది) తో పాటుగా దొమ్మటి. సంతోష్ చేతి పంపను ప్రారంభించారు . ఈ సందర్భంగా బాలవికాస ప్రతినిధులు పుచ్చకాయల కృష్ణారెడ్డి ప్రశాంత గౌడ్ లు



మాట్లాడుతూ బాల వికాస ఫౌండర్ అయిన బాల అక్క కృషితోటి దేశవ్యాప్తంగా పేదలు బడుగు బలహీన వర్గాలు వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోని ఏరియాలలో బాలవికాస సహకారంతోటి చేతిపంపులు వాటర్ ట్యాంకులు వాటర్ ప్లాంట్లు మరుగుదొడ్లు ఆర్థికంగా వెనుకబడిన చదువుకుంటున్న పిల్లలకు ఆర్థిక సహాయం పుస్తకాలు నోట్స్ లు లాంటి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు రాజకీయాలకు మతాలకు ప్రాంతాలకు అతీతంగా సేవలు నిర్వహిస్తున్నామని అన్నారు బాలవికాస సేవలను పేద ప్రజలు మరింత వినియోగించుకోవాలని భవిష్యత్తులో బాలవికాస స్వచ్ఛంద సేవ కార్యక్రమాలలో ప్రజలందరూ పాల్గొని అభివృద్ధికి బాటలు వేసుకోవాలని అన్నారు కార్ల్ మార్క్స్ కాలనీలో నివాసం ఉంటున్న పేదలు ఈ బోరింగ్ ప్రారంభమైందని భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు బాలవికాస చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ఆరిఫ్, గుజ్జుల శివ ,పెండ్యాల మల్లేష్, పులిపాక రాజేష్ రవళి ,ముప్పారపు రాజు, బాబా, ఈసంపల్లి మల్లేష్, కుక్కల నరసమ్మ శ్రీను ,కోటి, చాంద్ బి, హసీనా గుజ్జుల వెంకన్న ,సాంబార్ సునీత ,పోశాలు ,మైరూ నిషా,జ్యోతి, నాగమణి ,గణేష్ తదితర కాలనీవాసులు పాల్గొన్నారు

## కుటుంబ సమేతంగా వారాహి హెూమంలో పాల్గొన్న

# పీసీసీ సభ్యులు పెండెం రామానంద్



**నర్సంపేట/మే14(జర్నలిస్ట్ వార్త):** నర్సంపేట పట్టణానికి చెందిన సర్వాపురం శ్రీ హనుమాన్ దేవాలయంలో బుధవారం నిర్వహిస్తున్న శ్రీ హనుమాన్ మహాయాగం రెండోవ రోజులో భాగంగా నిన్న రాత్రి వైభవంగా నిర్వహించిన వారాహి హెూమంలో ముఖ్య అతిథిగా కుటుంబ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలను నిర్వహించిన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ ఈ సందర్భంగా ఆలయ పూజారులు టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ తల్లీ పెండెం అరుణ, సతీమణి పెండెం లక్ష్మీరామానంద్, కుమారులు పెండెం యశ్వంత్, పెండెం అభినవ్, ప్రత్యేకంగా ఆశీర్వదించడం జరిగింది. ఈ సందర్భంగా పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ మాట్లాడుతూ నియోజకవర్గ మరియు నర్సంపేట పట్టణ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో క్షేమంగా ఉండాలని కుటుంబ సామెతంగా వేడుకోవడం జరిగింది పేర్కొన్నారు.

# వ్యాపారులు ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలి

## -జిల్లా పంచాయతీ అధికారి కల్పన



**పర్వతగిరి/మే14(జర్నలిస్ట్ వార్త):** గ్రామ పంచాయతి నందు వ్యాపారం చేసుకొనే వారు తప్పనిసరిగా లైసెన్స్ తీసుకోవాలి అని జిల్లా పంచాయతీ అధికారి కటకం కల్పన సూచించారు. బుధవారం పర్వతగిరి గ్రామం లో వ్యాపారం చేసే దుకాణం లను సందర్శించి వ్యాపారులకు తెలిపారు. గ్రామం లొని గ్రామ పారిశుధ్య పరిశీలన చేసారు. త్రాగు నీటి సరఫరా, నర్సరీ మొక్కలు, వర్మీ కంపోస్టు తయారు విధానం పరిశీలన చేసి పంచాయతి సిబ్బంది కీ తగిన సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పంచాయతి అధికారి, వేదవతి, స్థానిక పంచాయతి కార్యదర్శి రఘు, కరోబార్ కరుణాకర్, పంచాయతి సిబ్బంది పాలుగోన్నారు.

# సరస్వతీ పుష్కరాలకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు

## -జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ శ కిరణ్ ఖరే,

## -ముఖ్యమంత్రి భద్రతా అధికారి వాసుదేవరెడ్డి.




**భూపాలపల్లి/మే14(జర్నలిస్ట్ వార్త):** సరస్వతీ పుష్కరాలకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ శ కిరణ్ ఖరే, ముఖ్యమంత్రి భద్రతా అధికారి వాసుదేవరెడ్డి అన్నారు.బుధవారం కాళేశ్వరంలో ఈఓ కార్యాలయంలో ముఖ్యమంత్రి పర్యటనపై అధికారులతో భద్రతా ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు.ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ప్రజలెవ్వరూ అసౌకర్యానికి గురికాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. హెలికాప్టర్ ద్వారా గురువారం సాయంత్రం 5 గంటలకు కాళేశ్వరం చేరుకుంటారని ముఖ్యమంత్రి రవాణా చేయు మార్గంలో పోలీస్ బందోబస్తు, బాంబ్ స్క్వాడ్, ట్రాఫిక్ కంట్రోల్, ఆయా విభాగాల సమన్వయంతో భద్రతా చర్యలుపర్యవేక్షణ చేయాలని తెలిపారు. మార్గంలో బారికేడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎస్డీఆర్ఎఫ్, ఎన్డిఆర్ఎఫ్, సింగరేణి రెస్క్యూ బృందాల సేవలు వినియోగించ నున్నట్లు తెలిపారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, ప్రత్యాన్మయంగా జనరేటర్ సిద్ధంగా ఉంచాలని విద్యుత్ అధికారులకు సూచించారు. బందోబస్తు ప్రతి ఒక్కరి బాధ్యతని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డిఓ రవి, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి పుష్కరాలకు విస్తృత ఏర్పాట్లు

## -దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి శైలజా రామయ్యర్




**భూపాలపెల్లి/మె14(జర్నలిస్ట్ వార్త):** 15వ తేదీ నుంచి 26వ తేదీ వరకు జరిగే సరస్వతి పుష్కరాల సందర్భంగా విచ్చేయు భక్తులకు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ తెలిపారు. బుధవారం సరస్వతి ఘాట్ వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. ఈ



సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రేపు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సరస్వతి మాతా విగ్రహం, ఘాట్ ప్రారంభోత్సవం చేస్తారని, పుష్కర స్నానమాచరించి స్వామి వారిని దర్శించుకుంటారని, అనంతరం త్రివేణి సంగమంలో మొట్ట మొదటి సారిగా కాశీ పండితులు నిర్వహించనున్న నదీ హారతిలో పాల్గొంటారని తెలిపారు. మన రాష్ట్రంలో. మొట్ట మొదటిసారిగా పెద్ద ఎత్తున పుష్కరాలు నిర్వహిస్తున్నామని జిల్లా యంత్రాంగం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని, భక్తుల పట్ల గౌరవంగా వ్యవహరించాలని భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉందని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తదితరులు పాల్గొన్నారు.



# రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన

## - పాల్గొన్న మార్నేని దంపతులు

**ఐనవోలు/మే 14(జర్నలిస్ట్ వార్త):** ఐనవోలు మల్లికార్జున స్వామి వారి ఆలయ పరిసర ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో టేస్కాబ్, వరంగల్ డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్ రావు - మధుమతి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ, స్థానిక నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# నేరుగా విద్యార్థుల బ్యాంక్ ఖాతాల్లోకి కాస్మోటిక్ ఛార్జీలు !

## తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

(హైదరాబాద్)**మే 14(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణలోని వివిధ సోషల్ వెల్ఫేర్, మైనారిటీ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, రెసిడెన్షియల్ వసతి గృహాలలో మెరుగైన సేవలు అందించడానికి తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను సీఎస్ కె రామకృష్ణారావు ఆదేశించారు. సీఎం రేవంత్ రెడ్డి దేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు మంగళవారం రాష్ట్ర సచివాలయంలో రాష్ట్రంలోని ప్రభుత్వ సాంఘిక, గిరిజన, మైనారిటీ వసతి గృహాల నిర్వహణపై ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ వసతి గృహాలలో నాణ్యమైన భోజనం, చక్కటి మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారని, ఆ మేరకు అధికారులు చర్యలు తీసుకోవాలని సిఎస్ సూచించారు. విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు ( చెల్లింపులను నేరుగా విద్యార్థుల బ్యాంక్ అకౌంట్ లోకి జమ చేసేందుకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలన్నారు. అదేవిధంగా డెబిట్ కార్డు తరహాలో ఒక స్మార్ట్ కార్డును అందించడం వల్ల విద్యార్థులకు బ్యాంకింగ్ సేవలపై అవగాహన ఏర్పడుతుందని సిఎస్ పేర్కొన్నారు. విద్యార్థులు వారికి కావాల్సిన సబ్బులు, కాస్మోటిక్ వస్తువులు కొనుగోలు చేసుకోవడానికి మహిళా సంఘాలు నిర్వహిస్తున్న మొబైల్ విక్రయకేంద్రాలతో సమన్వయం చేసుకోవాలని పేర్కొన్నారు. రాబోయే విద్యాసంవత్సరానికి సంబంధించి ప్రభుత్వ వసతి గృహాలకు సరిపడ నాణ్యమైన సరుకులు, విద్యార్థుల టెక్స్ బుక్స్, నోట్ బుక్స్, యూనిఫామ్స్, బెడ్ షీట్లు, కార్పేట్స్, స్కూల్ బ్యాగ్స్ తదితర సామగ్రి సమకూర్చుకునేందుకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, సరుకుల క్వాలిటీ విషయంలో రాజీపడొద్దని సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారని, ఆ మేరకు అధికారులు తగు ప్రతిపాదనలు సిద్ధం చేసుకోవాలని సిఎస్ రామకృష్ణారావు సూచించారు. ఈ సమావేశంలో ఎస్సీ డెవలప్మెంట్ ముఖ్యకార్యదర్శి ఎన్ శ్రీధర్, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ విద్యాసంస్థల కార్యదర్శి ఎ వర్షిణి, సెర్ఫ్ సీఈఓ దివ్య, బీసీ వెల్ఫేర్ సెక్రటరీ ఈ శ్రీధర్ పాల్గొన్నారు.

# మరోఐదురోజులు వానలు



(హైదరాబాద్)**మే 14(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణలో ఐదు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. వర్షాల నేపథ్యంలో రాగల మూడురోజుల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి మూడు డిగ్రీలు తక్కువగా ఉండే అవకాశం ఉందని పేర్కొంది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వడగండ్ల వానలు పడే అవకాశం ఉందని తెలిపింది. నల్గొండ, సూర్యాపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని చెప్పింది. ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, యాదాద్రి భువనగిరి, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట జిల్లాల్లో ఈదురుగాలులతో వానలు పడుతాయని చెప్పింది.ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. బుధవారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు పడే సూచనలున్నాయని పేర్కొంది. మంచిర్యాల, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. 16న నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో ఈదురుగాలులు వీస్తాయని చెప్పింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, రంగారెడ్డి, హైదరాబాద్, మల్కాజ్‌గిరి, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కొనసాగుతాయని హెచ్చరించింది. అలాగే, శని, ఆదివారాల్లోనూ వర్షాలు కురుస్తాయని పేర్కొంది.

## సోషల్ మీడియా కోఆర్డినేటర్లకు ఐడీ కార్డ్స్

**- ఇన్సూరెన్స్ పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే నాగరాజు**



**హనుమకొండ/మే 14(జర్నలిస్ట్ వార్త):** హనుమకొండలోని వర్ధన్నపేట ఎమ్మెల్యే నివాస క్యాంపు కార్యాలయంలో బుధవారం సోషల్ మీడియా కోఆర్డినేటర్లకు ఐడి కార్డ్స్ ఇన్సూరెన్స్ మంత్రాలను ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు చేతుల మీదుగా అందజేశారు. వరంగల్ పార్లమెంట్ సోషల్ మీడియా ఇంచార్జి నేహల్, వర్ధన్నపేట నియోజకవర్గ కో-ఆర్డినేటర్ పుట్ట తిరుపతి ఉన్నారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, విస్తృత ప్రచారం చేయాలని, ప్రతిపక్షాలు చేసే కుట్రలను, అబద్దాలను తిప్పికొడుతూ ప్రజలకు పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లేందుకు కృషి చేయాలని కోఆర్డినేటర్లకు పలు సూచనలు సలహాలు చేశారు.

## వేంసూరు మండలానికి తుమ్మల వరాల జల్లు



**వేంసూరు/మే14(జర్నలిస్ట్ వార్త):** వేంసూరు మండలానికి మంత్రి తుమ్మల వరాల జల్లు కురిపించారు. ఖమ్మం జిల్లాలోని తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఉన్న మండలాల్లో వేంసూరు ఒకటి. అలాంటి వేంసూరు మండలానికి అపర భగీరధుడు, అభివృద్ధి ప్రదాత మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ద్వారా మూడు వరాల కు హామీ ఇచ్చారు. ఎన్టీఆర్ కాలువ ద్వారా వచ్చే వరద నీటితో ఆ మండలాల్లో గ్రామాల్లో పంట పొలాలు పచ్చగా కళకళలాడుతున్నాయి. సుమారు 100 కోట్ల వ్యయంతో కల్లూరి గూడెం పామాయిల్ ఫ్యాక్టరీ కి శంకుస్థాపన చేశారు. దీనివలన ఆ ప్రాంతంలో భూముల ధరలు విపరీతంగా పెరగనున్నాయి. జిల్లాలో గ్రీన్ ఫీల్డ్ రోడ్డు వేంసూరు గ్రామానికి మాత్రమే అతి సమీపం నుంచి తాకుతూ వెళు తుంది. గ్రామ పరిధిలోని ఎగ్జిట్ మరియు ఎంట్రీ అవకాశం ఉంది. దీనివలన చింతలపూడి,విస్సన్నపేట, అశ్వరావుపేట, దమ్మపేట పలు ప్రాంతాల నుంచి వేంసూరు వచ్చి గ్రీన్ ఫీల్డ్ రోడ్డుపైకి చేరాల్సి ఉంటుంది. దీనివలన వ్యాపారాలు పెరిగే అవకాశం ఉంది. ఈ క్రమంలో మంత్రి తుమ్మల రేపు అనగా గురువారం మధ్యాహ్నం 12 గంటలకు లింగపాలెం నుంచి దంసలాపురం వరకు గ్రీన్ ఫీల్డ్ హైవే లో మంత్రి ప్రయాణించి పనుల పురోగతిని పర్యవేక్షించి ఆగస్టు మాసం కల్లా గ్రీన్ ఫీల్డ్ హైవేపై రాకపోకలు ప్రారంభించాలని మంత్రి తుమ్మల తీవ్రంగా కృషి చేస్తున్నారు.పదవులు శాశ్వతం కాదు చేసిన అభివృద్ధి మాత్రమే చిరస్థాయిగా నీ లుస్తుందని నమ్మే తుమ్మల పనితీరు మా మండలానికి వరంగా మారింది అని అంటున్న వేం సుర్ మండల ప్రజలు.

## రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు



**- అకాల వర్షాలకు తడిసిన ప్రతి గింజను ప్రభుత్వంమే కొనుగోలు చేస్తుంది**
**- అధికారులు ఇప్పటికే ధాన్యం కొనుగోలు చేస్తున్నారు**
**- ప్రతి రైతుకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది**
**- తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన మంత్రి సీతక్క**

**ఏటూరునాగారం/మే 14(జర్నలిస్ట్ వార్త):** ఏటూరునగరం మండలం గోగుపల్లి గ్రామంలో కురిసిన అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని బుధవారం పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి గ్రామీణనీటి సరఫరా శాఖ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వంమే కొనుగోలు చేస్తుందన్నారు. ఆరుగాలం కష్టపడి రైతులు పండించిన వరి ధాన్యం అకాల వర్షాలకు తడిసిన ముద్ద కావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. పంట నష్ట పరిహారం ఎంతైనా ప్రభుత్వంమే చెల్లిస్తుందని చెప్పారు. నేరుగా రైతుల ఖాతాలో జమ చేస్తుందని వివరించారు.జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు ఇంకా ఎక్కడెక్కడ వరి ధాన్యం ఉన్న యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బస్సు టైరు పేలి పలువురికి గాయాలు



**పర్వతగిరి/మే14( జర్నలిస్ట్ వార్త):** బస్సు టైర్ పేలి పలువురు ప్రయానీకులకు గాయాలైన సంఘటన మండలంలోని తురకల సోమరం గ్రామ శివారులో బుధవారం జరిగింది. బాధితుల కథనం ప్రకారం వరంగల్ నుంచి పర్వతగిరి మీదుగా అన్నారం వెళ్లే ఆర్టీసీ హనుమకొండ డిపో బస్సు సోమరం గ్రామ శివారుకు రాగానే టైరు పేలడంతో లోపల ఉన్న ప్రయాణికులు ఎగిరి కింద పడ్డారు. దీంతో పలువూరు ప్రయాణికులకు గాయాలయ్యాయి. ప్రమాదంలో ఉల్లి మాధవి, ఉల్లి గురు ప్రసాద్, నునావత్ బాలులకు తీవ్ర గాయాలు కాగా, 108 వాహన సహాయంతో ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంపై క్షతగాత్రుల బంధువులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడానికి వెళ్లడంతో ప్రమాదవశాత్తు టైరు పేలిన సంఘటనకు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేమని పోలీసులు అంటున్నారని వారు వాపోయారు. మండలం లో మంగళవారం ఒక బస్సు టైరు పేలి ప్రయాణికులకు గాయాలు కాగా, మళ్లీ తెల్లవారి బుధవారం కూడా ఇలాంటి ఘటనే జరగడంతో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణంపై ప్రయాణికులు సందిగ్ధం వ్యక్తం చేస్తున్నారు.

# వైకల్యం శరీరానికి మాత్రమే మనస్సుకు కాదు

**- దివ్యాంగులు ఆత్మ స్థైర్యంతో ముందడుగు వేయాలి - రెట్రో ఫి టెడ్ మోటార్ వాహనాలు పంపిణీ**

**- తెలంగాణ పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క**





**ములుగు/మే 14(జర్నలిస్ట్ వార్త):**

వైకల్యం శరీరానికి మాత్రమే తప్ప మనస్సుకు కాదని బుధవారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. దివ్యాంగులు ఆత్మ స్థైర్యంతో ముందడుగు వేయడానికే సహాయ ఉపకరణాల పంపిణీ చేస్తున్నామని తెలిపారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా సంక్షేమ అధికారిణి కే. శిరీష అధ్యక్షతన మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాకు చెందిన 6 దివ్యాంగులకు బ్యాటరీతో నడిచే ట్రై సైకిళ్లను అందించేందుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి సీతక్క మాట్లాడుతూ వైకల్యం శరీరానికి మాత్రమేనని మనస్సుకు కాదని, దివ్యాంగులు ఆత్మ స్థైర్యంతో ముందడుగు వేయడానికే ఈ ఉపకరణాలను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. దివ్యాంగులు సకలాంగులకు ఏమాత్రం తీసిపోరని వారు ఇంకా విభిన్న సామర్థ్యాలను కలిగి ఉంటారని కొనియాడారు. దివ్యాంగుల సంక్షేమానికి



ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందులో భాగంగానే దివ్యాంగులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో, సంక్షేమ పథకాల్లో రిజర్వేషన్లు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. దివ్యాంగులకు ఉపాధి కల్పించడంలో భాగంగా వారికి ఉద్యోగ అవకాశాల కొరకు ఏ ఆఫీసుల చుట్టూ తిరగకుండా నేరుగా వారికోసమే ప్రత్యేకంగా ప్రభుత్వం రూపొందించిన వెబ్ సైట్ లో వివరాలు నమోదు చేసుకుంటే వారి అర్హతలకు తగిన ఉద్యోగం లభించేలా ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. రానున్న రోజుల్లో మన ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో దివ్యాంగుల అభివృద్ధి, సంక్షేమ కోసం వారి సాధికారతే లక్ష్యంగా వినూత్న కార్యక్రమాలను రూపొందించడం జరుగుతుందని అన్నారు. దివ్యాంగుల చేతికి ఊతకర్రలా మన ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని, దివ్యాంగులు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతీ సంక్షేమ పథకంలో దివ్యాంగులకు తొలి ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని, జిల్లాలోని దివ్యాంగులకు ప్రభుత్వం ద్వారా అన్ని విధాలుగా సహకారం అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి చిత్రామిశ్రా మాట్లాడుతూ దివ్యాంగులకు మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో ఈ సహాయ ఉపకరణాలను ఉచితంగా అందించడం ఎంతో గొప్ప విషయం అని అన్నారు. దివ్యాంగులు, ఈ సహాయ ఉపకరణాలను సక్రమంగా వినియోగించుకొని తమ వైకల్యాన్ని అధిగమించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మహేందర్, సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణుదేవ్ వర్మ తో మర్యాదపూర్వక భేటీ అయిన మంత్రి పొంగులేటి





**హైదరాబాద్/మే14(జర్నలిస్ట్ వార్త):** రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణుదేవ్ వర్మ తో మర్యాదపూర్వక భేటీ అయిన మంత్రివర్యులు పొంగులేటి, ఖమ్మం ఎంపీ రామసహాయం, టీ జి ఐ డి సి చైర్మన్ మువ్వా ఈ భేటీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం అమలు,ఇందిరమ్మ ఇళ్ల పథకం గురించి గవర్నర్ కి సవివరంగా తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి, ఈ ఏడాది ప్రతి నియోజకవర్గానికి 3,500 చొప్పున, రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 4.5 లక్షల ఇళ్లను మంజూరు చేస్తున్నామని తెలిపారు.గవర్నర్ వర్మ ఆలోచన, ముఖ్యమంత్రి అనుమల రేవంత్ రెడ్డి సూచనల మేరకు గిరిజన నియోజకవర్గాలకు అదనంగా 500 నుంచి 700 ఇళ్లను మంజూరు చేయడం, అలాగే ఐటిడిఏ పరిధిలోని చెంచు గిరిజన కుటుంబాలకు 10,000 ఇళ్లను అందజేస్తున్నామన్నారు. మొదటి దశలో అత్యంత నిరుపేదలకు ప్రాధాన్యత క్రమంలో ఇళ్లను అందించేలా పకడ్బందీగా కార్యాచరణ చేపట్టామని తెలియచేసారు.గవర్నర్ దత్తత తీసుకున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పూసుకుంట, గోగులపూడి గ్రామాలు, ఆదిలాబాద్ జిల్లాలోని ఘర్కి, మంగ్లీ, నాగర్‌కర్నూల్ జిల్లాలోని అప్పాపూర్, బౌరాపూర్ గ్రామాల్లో కూడా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిన విషయాన్ని తెలియచేసారు.రాష్ట్రంలో గత పదేళ్లుగా నెలకొన్న భూసమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించాలన్న లక్ష్యంతో తీసుకువచ్చిన భూభారతి చట్టాన్ని గత నెల 17వ తేదీ నుంచి రాష్ట్రంలోని నాలుగు మండలాల్లో ప్రారంభించి ప్రయోగాత్మకంగా అమలు చేశామని, ఈ నెల 5వ తేదీ నుంచి 28 మండలాల్లో అమలు చేస్తున్నామని, ఎలాంటి రుసుములు లేకుండా ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి సమస్యల పరిష్కారానికి రెవెన్యూ యంత్రాంగం పనిచేస్తోందని తెలియచేసారు.ఈ భేటీలో హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ విపి గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో దుక్కిటేద్దు మృతి



**రాయపర్తి/మే14(జర్నలిస్ట్ వార్త):** ప్రమాదవశాత్తు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కు తగిలి ఎద్దు మృతి చెందిన సంఘటన మండలంలోని ఊకల్ శివారు బాలు నాయక్ తండాలో బుధవారం చోటుచేసుకుంది రైతు భానోత్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఊకల్ శివారు బాలు నాయక్ తండా కు చెందిన బానోత్ వెంకన్న తనకున్నటువంటి ఎద్దులను బుధవారం మేతకు తీసుకెళుతుండగా ప్రమాదవశాత్తు ఎత్తు తక్కువగా ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కు తగిలి ఎద్దు అక్కడికక్కడే మృతి చెందింది మృతి చెందిన ఎద్దు విలువ సుమారు 65000 ఉంటుందని రైతు వినిపిస్తూ తెలిపారు విద్యుత్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా ట్రాన్స్ఫార్మర్లను సరి చేయడం లేదని రైతు వెంకన్న విలపిస్తూ తెలిపారు ఎద్దు మృతి చెంది నష్టపోయిన రైతు వెంకన్నను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే





**వర్ధన్నపేట/మే 14(జర్నలిస్ట్ వార్త):** వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలో బుధవారం జరిగిన వివాహ వేడుకలకు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు హాజరైనారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు. వరంగల్ మామునూర్ హెచ్ ఆర్ ఎస్ గార్డెన్ లో కాంగ్రెస్ నాయకులు దశరథం బంధువులు అమరావాదీ అక్షిత - అభిచందన్ రెడ్డి, హసన్పర్తి మల్లారెడ్డిపల్లె కేఎల్ఎన్ రెడ్డి కన్వెన్షన్ హాల్ లో ఆర్ఎంపి డాక్టర్ రవికుమార్ కుమార్తె సంజన-అరుణ్ వివాహ మహోత్సవం, హసన్పర్తి మండల కేంద్రంలో సెంటినరీ బాప్టిస్ట్ చర్చ్ లో కాంగ్రెస్ నాయకులు మేకల ఆనంద్ అన్న కుమార్తె మౌనిక - ప్రవీణ్ వివాహ వేడుకలు, హసన్పర్తి మండల పరిధిలోని మడిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ చిర్ర సుమలత - విజయ్ కుమార్తె ఐశ్వర్య, కుమారుడు సిద్ధార్థ్ దోతీ కట్టించే కార్యక్రమం, వర్ధన్నపేట మండలం ఉప్పరపల్లి క్రాస్ రోడ్ లోని లక్ష్మి గార్డెన్ లో కక్కిరాలపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు పెండ్ల సంపత్, కుమారుడు సంతోష్ కుమార్ - రేవతి వివాహ వేడుకలు, పర్వతగిరి మండల పరిధిలోని రోళ్ళకల్ గ్రామంలో ఎమ్మెల్యే నాగరాజు వ్యక్తిగత సహాయకులు(పిఏ) బానోత్ అనిల్ నాయక్ - ఉష్నా నిశ్చితార్థ కార్యక్రమం, పర్వతగిరి మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో మూడు పావని - నరేష్ వివాహ మహోత్సవం వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కేన్స్ 2025లో ఊర్వశి రౌతేలా క్యాట్‌వాక్

78వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ మంగళవారం అంగరంగ వైభవంగా మొదలైంది. ప్రతీసారి లాగే, ఈసారి కూడా బాలీవుడ్ బ్యూటీ, డాకు మహారాజ్ ఫేమ్ ఊర్వశి రౌతేలా రెడ్ కార్పెట్‌పై తనదైన స్టైల్‌లో మెరిసింది. బోల్డ్ ఫ్యాషన్ ఛాయిస్‌లతో ఎప్పుడూ వార్తల్లో నిలిచే ఈ ముద్దుగుమ్మ, ఈసారి రంగురంగుల డ్రెస్సులో, మిలమిల మెరిసే చిలుక ఆకారంలో ఉన్న క్లచ్‌తో సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా నిలిచింది. కొందరు ఆమె లుక్‌కి ఫిదా అయితే, మరికొందరు మాత్రం సోషల్ మీడియాలో సరదాగా ట్రోల్స్ వేస్తూ రచ్చ చేశారు. దీంతో మిక్స్‌డ్ రెస్పాన్సెస్ వచ్చాయి. ఊర్వశి రంగురంగుల ఫిష్‌టైల్ గౌనులో దర్శనమిచ్చింది. ఈ స్ట్రాప్‌లెస్ డ్రెస్సులో రెడ్, బ్లూ, యెల్లో కలర్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. దీనికి తోడు పొడవాటి ట్రైల్ (పొడవాటి తోక లాంటిది) ఈ ముద్దుగుమ్మ లుక్‌కి మరింత డ్రామాటిక్ టచ్ ఇచ్చింది. ఈ డ్రెస్సుకి తగ్గట్టుగా మ్యాచింగ్ కిరీటం, పెద్ద చెవిపోగులు, బోల్డ్ ఐ మేకప్‌తో అదరగొట్టింది. ఈ మొత్తం గెటప్, కేన్స్‌లో ఈ ఐటమ్ బాంబ్ "ఔట్ -ఆఫ్-ది-బాక్స్" స్టైల్‌ని కళ్లకు కట్టింది.

కానీ, అందరి కళ్లూ ఆమె చేతిలో ఉన్న స్పెషల్ యాక్సెసరీ మీదే పడ్డాయి. అదే చిలుక ఆకారంలో క్రిస్టల్స్‌తో పొదిగిన క్లచ్‌ఈ క్లచ్‌ను ప్రముఖ లగ్జరీ డిజైనర్ జుడిత్ లీబర్ తయారుచేశారు. దీని ఖరీదు సుమారు 5,495 డాలర్లు (అంటే మన కరెన్సీలో దాదాపు రూ.4,68,000). చిలుక ఆకారంలో, మొత్తం క్రిస్టల్స్‌తో తళతళలాడుతున్న ఈ బ్యాగ్ క్షణాల్లో అందరి దృష్టినీ లాగేసింది. ఊర్వశి కూడా ఫొటోగ్రాఫర్లకు పోజులిస్తూ ఆ విచిత్రమైన క్లచ్‌కి ముద్దు పెడుతూ రెడ్ కార్పెట్ మీద మరింత హడావిడి చేసింది. ప్రముఖ ఫ్యాషన్ వాచ్‌డాగ్ 'డైట్ సబ్యా' ఈ లగ్జరీ యాక్సెసరీ గురించి పోస్ట్ చేసి, దాని ధరను బయటపెట్టడంతో సోషల్ మీడియాలో ఇది హాట్ టాపిక్‌గా మారింది. ఊర్వశి తన కేన్స్ ఎంట్రీ వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేసిన వెంటనే, కామెంట్ల వర్షం కురిసింది. ఆ వీడియోలో ఆమె లగ్జరీ కారు దిగి, తన ప్యారట్ క్లచ్‌ను గర్వంగా పట్టుకుని రెడ్ కార్పెట్ వైపు నడుస్తూ కనిపించింది. ఫ్యాన్స్ ఈ భామ బోల్డ్ లుక్‌ని మెచ్చుకుంటే, నెటిజన్లు మాత్రం సెటైర్లతో ఒక ఆట ఆడుకున్నారు. "తెల్లవారుజామున 3 గంటలకు పోస్ట్ చేసిన మొదటి భారతీయ నటి" అని ఒకరు, "విదేశంలో కారు దిగిన మొదటి భారతీయ మహిళ" అని మరొకరు చమత్కరించారు. ఐశ్వర్య రాయ్ బచ్చన్ 2018 కేన్స్ లుక్‌తో కూడా కొందరు పోల్చారు. ఈ వాల్తేరు వీరయ్య నటి గతంలో చాలాసార్లు కేన్స్ ఫెస్టివల్‌కి హాజరైంది. ప్రతీసారి ఆమె వేసుకునే డ్రెస్సులు, ఎంచుకునే ఫ్యాషన్ చర్చనీయాంశంగా మారుతాయి. పొగడ్తలు వచ్చినా, ట్రోల్స్ వచ్చినా... ఈ స్కందా నటి మాత్రం ట్రెండింగ్‌లో ఉండటం ఖాయం.








## ఓటీటీలోకి హిట్ 3..

యువ హీరో నాని లీడ్ రోల్‌లో నటించిన తాజా చిత్రం హిట్-3: ది థర్డ్ కేస్ థియేటర్లలో ఘన విజయం సాధించడంతో ఇప్పుడు ఈ సినిమా ఓటీటీ రిలీజ్‌పై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. హిట్ సిరీస్‌లో మూడో భాగంగా విడుదలైన ఈ సినిమాకు శైలేష్ కొలను దర్శకత్వం వహించారు ప్రస్తుతం చాలా థియేటర్లలో ఈ సినిమాకు హౌస్‌ఫుల్ కలెక్షన్లు వస్తుండటంతో చిత్ర బృందం ఇటీవలే సక్సెస్ మీట్ నిర్వహించింది. ఇక ఈ సినిమా ఓటీటీలో ఎప్పుడెప్పుడు వస్తుందా అని సినీ ప్రేమికులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజా సమాచారం మేరకు, నెట్‌ఫ్లిక్స్ హిట్-3 డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను దక్కించుకున్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం నెట్‌ఫ్లిక్స్ చిత్ర బృందానికి రూ. 50 కోట్లకు పైగా చెల్లించినట్లు సమాచారం. థియేటర్లలో విడుదలైన 5 వారాల తర్వాత ఓటీటీలో స్ట్రీమింగ్ చేయాలన్న డీల్ కుదిరిందని టాక్. అంటే జూన్ మొదటి లేదా రెండో వారంలో హిట్-3 నెట్‌ఫ్లిక్స్‌లో అందుబాటులోకి వచ్చే అవకాశముంది.శ్రీనిధి శెట్టి ఈ సినిమాలో హీరోయిన్‌గా నటించగా, సూర్య శ్రీనివాస్, రావు రమేష్, సముద్ర ఖని, కోమలి ప్రసాద్, నెపోలియన్, రవీంద్ర విజయ్, ప్రతీక్ బబ్బర్, టిస్కా చోప్రా కీలక పాత్రల్లో నటించారు. అదేవిధంగా, కొంతమంది స్టార్ హీరోలు క్యామియో రోల్స్ లో కనిపించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. సంగీతాన్ని మిక్కీ జే. మేయర్ అందించారు. త్వరలోనే హిట్-3 ఓటీటీ రిలీజ్‌కు సంబంధించి అధికారిక ప్రకటన వెలువడనుంది.

## లండన్‌లో రామ్‌చరణ్‌ను కలిసిన ప్రఖ్యాత బాక్సర్ జూలియన్ ఫ్రాన్సిస్



ప్రముఖ నటుడు రామ్ చరణ్‌ను లండన్‌లో ప్రముఖ బాక్సర్ జూలియన్ ఫ్రాన్సిస్ కలిశారు. ప్రస్తుతం లండన్ పర్యటనలో ఉన్న రామ్ చరణ్ మైనపు విగ్రహాన్ని అక్కడి ప్రఖ్యాత మేడమ్ టూస్సాడ్స్‌లో ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమానికి రామ్‌చరణ్ కుటుంబ సమేతంగా లండన్‌కు వెళ్లారు. ఈ క్రమంలో బ్రిటిష్ హెవీ వెయిట్ ఛాంపియన్‌గా ఐదుసార్లు, కామన్వెల్త్ ఛాంపియన్‌గా నాలుగుసార్లు గెలిచిన బాక్సర్ జూలియస్ ఫ్రాన్సిస్ మంగళవారం రామ్ చరణ్‌ను కలిశారు. ఈ సందర్భంగా బాక్సింగ్ బెల్ట్‌ను తన భుజంపై వేయమని రామ్ చరణ్‌ను జూలియస్ కోరారు. ఇందుకు సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.కాగా, మేడమ్ టుస్సాడ్స్ మ్యూజియంలో రామ్ చరణ్ మైనపు విగ్రహాన్ని స్వయంగా చరణ్ చేతుల మీదుగా ఆవిష్కరించిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో చరణ్ సతీమణి ఉపాసన, కుమార్తె క్లీంకార, తల్లిదండ్రులు చిరంజీవి, సురేఖ పాల్గొన్నారు. దీనికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

## వివాదంలో చిక్కుకున్న 'డీడీ నెక్స్ట్ లెవల్' చిత్రం




ప్రముఖ తమిళ నటుడు సంతానం ప్రధాన పాత్రలో నటించిన హారర్ కామెడీ చిత్రం 'డీడీ నెక్ట్స్ లెవెల్' వివాదంలో చిక్కుకుంది. ఈ చిత్రానికి సంబంధించి ఇటీవల విడుదలైన ట్రైలర్‌కు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. ఈ చిత్రం మే 16న థియేటర్లలో విడుదల కావాల్సి ఉంది.

అయితే, ఈ చిత్రంలోని కిస్సా 47 పాట హిందువుల ఆస్తిక భావాలకు, తిరుమల శ్రీవారిని అవమానించేలా ఉందని ఆరోపణలు వెల్లువెత్తాయి. దీనిపై సేలంకు చెందిన బీజేపీ లీగల్ టీమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కిస్సా 47 పాటలో వాడిన 'గోవింద గోవింద' అనే పదాలు తిరుపతి ఏడుకొండలలో భక్తులు ఆరాధించే పవిత్ర స్వామికి సంబంధించినవని, పాటలో ఈ పదాలు ఉపయోగించడం హిందూ సంప్రదాయాన్ని దూషించే విధంగా ఉందని, భక్తి గీతాలలో ఉపయోగించే పవిత్రమైన పదాలకు అవమానకరమని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ వివాదంపై తాజాగా నటుడు సంతానం స్పందించారు. తాము ఏ ఒక్కరి మనోభావాలను దెబ్బతీసే విధంగా సినిమా తీయలేదని ఆయన అన్నారు. అలా ఉంటే తమకు సెన్సార్ నుంచి క్లియరెన్స్ వచ్చి ఉండేది కాదన్నారు. సెన్సార్ బోర్డు నుంచి అన్ని విధాలుగా పాజిటివ్ రెస్పాన్స్ వచ్చింది కనుక తాము సినిమాను ఎప్పుడెప్పుడు విడుదల చేద్దామా అని ఎదురు చూస్తున్నామని తెలిపారు. సెన్సార్ బోర్డు నిబంధనలకు అనుగుణంగానే సినిమాను రూపొందించామని, ఏ ఒక్కరి విషయంలోనూ తప్పుగా వ్యవహరించలేదని స్పష్టం చేశారు. తాము రోడ్డున పోయే ప్రతి ఒక్కరికీ సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని ఆరోపణలు చేసే వారిని ఉద్దేశించి ఘాటుగా బదులిచ్చారు.

## బాలీవుడ్ లో కీర్తి సురేష్‌కి మరో బంపర్ ఆఫర్!



కీర్తి సురేష్ అలియాస్ కళావతి %-%బేబీజాన్%-% తో బాలీవుడ్ లో లాంచ్ అయిన సంగతి తెలిసిందే. ఇందులో వరుణ్ ధావన్ కి జోడీగా నటించింది. భారీ యాక్షన్ థ్రిల్లర్ గా రిలీజ్ అయిన చిత్రం మాత్రం ఆశించిన ఫలితాలు సాధించలేదు. దీంతో కళావతికి ఆరంభంలో చేదు అనుభవం తప్పలేదు. అయినా కీర్తికి కొత్త ఛాన్సులకేమి కొదవలేదన్నట్లు బ్యాక్ టూ బ్యాక్ ఛాన్సులందుకుంటుందనే ప్రచారం బాలీవుడ్ మీడియాలో పీక్స్ లో జరుగుతోంది.

ఇప్పటికే కొన్ని ప్రాజెక్ట్ లకు సంబంధించి అగ్రిమెంట్ జరిగినట్లు వార్తలొస్తున్నాయి. ఆ సినిమాలేంటి? అన్నది బయటకు రాలేదు కానీ తాజాగా రాజ్ కుమార్ రావుకి జోడీగా మరో చిత్రంలో ఎంపికైనట్లు తెలుస్తోంది. విద్యా వ్యవస్థ నేపథ్యంలో రాజ్ కుమార్ రావు హీరోగా ఓ సినిమాకు సన్నాహాలు జరుగు తున్నాయి. ఈ చిత్రాన్ని ఆయనే సొంత బ్యానర్లో నిర్మిస్తున్నారు. %-%సెక్టార్ 36%-% ఫేం ఆదిత్యా నింబాల్కర్ తెరకెక్కిస్తున్నారు.ఇందులో హీరోయిన్ గా కీర్తి సురేష్ ఎంపికైంది. విద్యావ్యవస్థలో కుంభకోణాన్ని బయట పెట్టే పాత్రలో కీర్తి కనిపించనుంది. జూన్ లోనే చిత్రీకరణకు రంగం సిద్ధమవుతోంది. ఇదే నెలలో కీర్తి సీక్రెట్ గా ఉంచిన మరో ప్రాజెక్ట్ కూడా లాంచ్ అవుతుందని సమాచారం. మొత్తానికి అమ్మడికి తొలి సినిమాతో వైఫల్యం ఎదురైనా అవకాశాల పరంగా జోరందుకుంటుంది. ఇదే తరహాలో శ్రీలీల కూడా వరుస ఛాన్సులందుకుంటుంది.

తొలి సినిమా రిలీజ్ కు ముందే రెండు..మూడు ప్రాజెక్ట్ లు రెడీగా చేతిలో పెట్టుకుంది. బాలీవుడ్ మేకర్స్ కూడా ఈ మధ్య కాలంలో సౌత్ భామలకు పెద్ద పీట వేస్తున్నారు. ట్యాలెంటెడ్ బ్యూటీలకు అవకాశాలు కల్పించడానికి ముందుకొస్తున్నారు. మునుపటి పరిస్థితికి పూర్తి భిన్నమైన సన్నివేశం బాలీవుడ్ మార్కెట్ లో కనిపిస్తోందిప్పుడు.

## 'కింగ్‌డమ్' విడుదల వాయిదా..




తిన్ననూరి డైరెక్షన్‌లో తెరకెక్కుతున్న తాజా యాక్షన్ థ్రిల్లర్ చిత్రం 'కింగ్‌డమ్'. తాజాగా ఈ మూవీ విడుదల తేదీపై మేకర్స్ కీలక అప్‌డేట్ ఇచ్చారు. మే 30వ తారీఖున విడుదల కావాల్సిన ఈ సినిమా జులైకు వాయిదా పడింది. ఈమేరకు ఎక్స్ (గతంలో ట్విట్టర్) వేదికగా నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఒక ప్రకటన విడుదల చేసింది. మే 30వ తేదీ నుంచి జులై 4కు 'కింగ్‌డమ్'ను వాయిదా వేసిన విషయాన్ని ఈ రోజు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. "మా 'కింగ్‌డమ్'ను మే 30వ తేదీకే తీసుకు రావాలని ఎంతో ప్రయత్నించాం. కానీ, ఇటీవల దేశంలో ఊహించని ఘటనలు జరిగాయి. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రచారం చేయడం, ఈవెంట్స్ నిర్వహించడం సరికాదని వాయిదా వేశాం. జులై 4న చిత్రాన్ని విడుదల చేస్తాం" అని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పేర్కొంది. థియేటర్లలోకి 'కింగ్‌డమ్' ఆలస్యంగా వచ్చినా అభిమానులతో పాటు ప్రేక్షకుల అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా ఉంటుందని తెలిపింది. ఇక, ఇప్పటికే విడుదలైన ఈ మూవీ స్పెషల్ వీడియోకు మంచి స్పందన వచ్చిన విషయం తెలిసిందే. దాంతో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. విజయ్ సరసన హీరోయిన్‌గా భాగ్యశ్రీ బోర్సే నటిస్తుండగా.. యువ సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ బాణీలు అందిస్తున్నారు.